# 2. భాషా నైపుణ్యాలు

1. భాషా నైపుణ్యాలు ఎన్ని?
   ఎ) మూడు　బి) నాలుగు　సి) ఆరు　డి) ఎనిమిది
2. భాషా నైపుణ్యాల్లో ప్రధాన నైపుణ్యంగా దేన్ని పరిగణిస్తారు?
   ఎ) భాషణం　బి) పఠనం　సి) శ్రవణం　డి) లేఖనం
3. ఉత్తమ భాషావేత్త కావడానికి దోహదం చేసే నైపుణ్యం?
   ఎ) పఠనం　బి) శ్రవణం　సి) భాషణం　డి) లేఖనం
4. శిశు మనోవిజ్ఞానశాస్త్ర రీత్యా భాషా నైపుణ్యాల్లో మూడవది?
   ఎ) పఠనం　బి) శ్రవణం　సి) భాషణం　డి) లేఖనం
5. ప్రాథమిక స్థాయిలో విద్యార్థి శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించేవి?
   ఎ) బాల గేయాలు　బి) పద క్రీడలు　సి) హాస్య కథలు　డి) పైవన్నీ
6. నిత్యజీవితంలో జీవనోపాధి రంగంలో రాణించడానికి ఉపయోగపడే భాషా నైపుణ్యం?
   ఎ) శ్రవణం　బి) భాషణం　సి) పఠనం　డి) లేఖనం
7. వక్తృత్వ పోటీల వల్ల విద్యార్థుల్లో పెంపొందే లక్షణాలు?
   ఎ) భాషాభివృద్ధి　బి) ఆత్మవిశ్వాసం　సి) నాయకత్వ లక్షణాలు　డి) పైవన్నీ
8. అచ్చులకు మరో పేరు?
   ఎ) అనునాసికాలు　బి) స్వరాలు　సి) వ్యంజనాలు　డి) పరుషాలు
9. హల్లులకు మరో పేరు?
   ఎ) స్వరాలు　బి) సరళాలు　సి) వ్యంజనాలు　డి) పరుషాలు
10. ఉభయోష్ఠ్యాలు ఏవి?
   ఎ) య-ర-ల-వ　బి) ప-ఫ-బ-భ-మ　సి) శ-ష-స-హ　డి) గ, జ, డ, ద, బ
11. పఠన నైపుణ్యం వల్ల కలిగే ప్రయోజనాలు?
   ఎ) విషయ జ్ఞానం　బి) ఉచ్ఛారణ సౌలభ్యం　సి) రచనా నైపుణ్యం　డి) పైవన్నీ
12. ప్రాథమిక దశ విద్యార్థులకు ఉపయుక్తమయ్యే పఠన పద్ధతి?
   ఎ) మౌన పఠనం　బి) ప్రకాశ పఠనం　సి) క్షుణ్ణ పఠనం　డి) విస్తార పఠనం
13. ఒక్క గుక్కలో అర్థవంతంగా పలకగలిగే పద సముదాయామే.......?
   ఎ) శీఘ్ర ఉచ్ఛారణ　బి) ఉచ్ఛారణమితి　సి) పలుకుమేర　డి) పదసమూహం
14. ప్రాథమికోన్నత విద్యార్థులకు ఉపయుక్తమయ్యే పఠన పద్ధతి?
   ఎ) ప్రకాశ పఠనం　బి) విస్తార పఠనం　సి) మౌన పఠనం　డి) క్షుణ్ణ పఠనం
15. మనో నిగ్రహానికి భంగం కలిగే అవకాశం ఉన్న పఠన పద్ధతి ఏది?

SAKSHI

ఎ) ప్రకాశ పఠనం　　బి) మౌన పఠనం
సి) విస్తార పఠనం　　డి) మండూకప్లుత పఠనం

16. సాహిత్య ప్రక్రియల్లో రసాస్వాదనకు ఉపయోగపడే పఠన పద్ధతి?
ఎ) విస్తార పఠనం　బి) క్షుణ్ణ పఠనం　సి) ప్రకాశ పఠనం　డి) మౌన పఠనం

17. క్షుణ్ణ పఠనం వల్ల విద్యార్థికి కలిగే ప్రయోజనాలు?
ఎ) భాషా స్వరూపం తెలుసుకొనుట　బి) కవితాత్మను గ్రహించుట
సి) శబ్దార్థాల వినియోగ దక్షత　డి) పైవన్నీ

18. విద్యార్థి ఉపవాచక పఠనానికి ఉపయోగపడే పద్ధతి ?
ఎ) ప్రకాశ పఠనం　బి) మౌన పఠనం　సి) విస్తార పఠనం　డి) క్షుణ్ణ పఠనం

19. లేఖనాన్ని ఏ అంశంగా పేర్కొన్నారు?
ఎ) స్తబ్దాంశం　బి) కారకాంశం　సి) ప్రేరకాంశం　డి) బోధనాంశం

20. లేఖన నైపుణ్యం వల్ల కలిగే ప్రయోజనాలు?
ఎ) అక్షర జ్ఞానం　బి) పఠనాసక్తి　సి) శబ్ద స్వరూప గ్రహణం　డి) పైవన్నీ

21. మంచి దస్తూరికి ఉండాల్సిన లక్షణాలు?
ఎ) స్పష్టత　బి) సమత　సి) వేగం　డి) పైవన్నీ

22. లేఖన నైపుణ్యంలో భంగిమ ప్రాధాన్యం ?
ఎ) రాతలో వేగ ప్రాధాన్యం　బి) రాసేటప్పుడు కూర్చునే పద్ధతి
సి) గొలుసు రాత పద్ధతి　డి) అక్షరాల సమభూమిలో రాయడం

23. విద్యార్థి లేఖనాభివృద్ధికి మార్గాలు?
ఎ) చూసిరాత　బి) కాపీరాత　సి) ఉక్తలేఖనం　డి) పైవన్నీ

24. దృష్ట లేఖనానికి మరోపేరు?
ఎ) ఉక్త లేఖనం　బి) ఒరవడి　సి) చూసి రాత　డి) మంచి రాత

25. పఠన, లేఖనాలకు ఉన్న పరస్పర సంబంధాన్ని వివరిస్తూ "లేఖన దోషాలకు కారణం శ్రద్ధగా వినకపోవడం" అని చెప్పిన భాషావేత్త ఎవరు?
ఎ) రైబర్న్　బి) బేకన్　సి) గాంధీజీ　డి) ఠాగూరు

## సమాధానాలు

1) బి 2) సి 3) బి 4) ఎ 5) డి 6) బి 7) డి 8) బి 9) సి 10) బి 11) డి 12) బి 13) సి 14) సి
15) బి 16) బి 17) డి 18) సి 19) బి 20) డి 21) డి 22) బి 23) డి 24) సి 25) ఎ